మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 23 మార్చి 2025 పేజీలు 8

# భూగర్భ జలవనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** భూగర్భ జల వనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం జిల్లా భూగర్భ జలవనరుల శాఖ ఆద్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ప్రపంచ జలవనరుల దినోత్సవం 2025 సందర్భంగా ఎం.పి.డి. ఓ.లు,తహశీల్దార్‌లు,ఎం.పి.ఓ.లకు నిర్వహించిన వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం హిమానీనదాల సంరక్షణ అనే అంశంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రపంచ నీటి దినోత్సవం లో భాగంగా భూగర్భ జలాలు వెలికితీత నియమాలు -202,3 నీటి సంరక్షణ, స్థిరమైన నీటి నిర్వహణ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి వివిధ వాటాదారులు, అధికారులు సభ్యులను ఒకచోట చేర్చి వర్క్ షాప్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు నిత్య జీవితంలో నీరు ప్రముఖ పాత్ర పోషిస్తుందని,భూగర్భ జలాలు తగ్గడంతో పంటలు ఎండిపోవడం, త్రాగు నీటి సమస్య వస్తుందని అన్నారు.పూర్వం రాజ్యాధికారం, సామ్రాజ్య విస్తరణ కోసం యుద్దాలు జరిగేవని,రానున్న రోజుల్లో నీటి కోసం యుద్దాలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారని తెలిపారు. భూగర్భ జలాలను,ఉపరితల జలం ను గృహ, వ్యవసాయ, పరిశ్రమలు, వాణిజ్య అవసరాలకు మితి మీరి వాడడం వలన భూగర్భ జల మట్టం తగ్గి పోవటానికి కారణం అన్నారు. చెరువులు, కుంటలు నుండి వాటర్ తోడేయడం, ఆటోమేటిక్ స్టార్టర్ లు వినియోగంతో నీటి వృదా చేయడం జరుగుతుందని,జల వనరుల నిర్వహణ, సంరక్షణ పై అవగాహన అవసరం అన్నారు."నీటిని సృష్టించలేము కాని సంరక్షించుకోగలం" అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి అన్నారు ఇష్టారాజ్యంగా జల వనరులు,భూగర్భ జలాల సంరక్షణ నిబంధనలు పై తహశీల్దార్‌లు, ఎం.పి.డి.ఓ.లు, ఎం.పి.ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. నీటి సంరక్షణ పద్ధతులు పై దృష్టి పెట్టి అవగాహన కలిగించాలని అన్నారు. నీటి వృధా అరికట్టాలని,వర్షపు నీటి సంరక్షణ స్ట్రక్టర్ లు నిర్మాణం పై కూడా దృష్టి పెట్టాలని అన్నారు.అదే విధంగా నాటిన మొక్కలు సంరక్షించాలని,ప్రతి సంవత్సరం పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్ లు,ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీ స్థలాల్లో ల్యాండ్ స్కేపింగ్ తో పచ్చదనం పెంపొందించేలా మొక్కలు పెంచాలని అన్నారు.మంచి గార్డెన్, గ్రీనరీ పెంపుకు కృషి చేసిన అధికారులకు అవార్డు అందించనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ భూగర్భ జలాలు ప్రాధాన్యత గురించి వివరిస్తూ భూగర్భ,ఉపరితల జలాల వెలికి తీత,వాడకం నియంత్రణకు, జల సంరక్షణ,వృక్షాలు రక్షణ,భూమి,పర్యావరణ సంరక్షణకు టి.జి. వాల్టా చట్టం 2002 ప్రకారం నిబంధనలు అమలు చేయాలని సూచించారు. జిల్లాలో బాలానగర్, మిడ్జిల్, నవాబ్ పేట,రాజ పూర్ ప్రాంతాల్లో భూగర్భ జలాల వెలికితీత అధిక స్థాయిలో ఉందని తెలిపారు. టి.జి.వాల్టా 2002సెక్షన్ 8,సబ్ సెక్షన్ (2) ప్రకారం భూగర్భ జల వనరులకు సంబంధించి బోర్‌వెల్‌లు తవ్వుటకు, బోర్, ట్యూబ్, హ్యాండ్ పంప్‌కు ప్రతి వ్యవసాయ,గృహ యజమాని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇందుకు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శికి,పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్‌కు నిర్ణీత ప్రోపార్మా లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు .భూగర్భ జల వనరుల శాఖ వనరుల శాఖ అభిప్రాయం తీసుకుని రిజిస్ట్రేషన్ వేస్తారని అన్నారు రిగ్‌లు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు మౌలిక వసతులు,ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్, పరిశ్రమలు,బల్క్ వాటర్ ట్యాంకర్,మైనింగ్ ప్రాజెక్ట్ లు టి.జి.వాల్టా చట్టం ప్రకారం భూగర్భ జల వనరుల శాఖ ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుని నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని అన్నారు భూగర్భ జల వనరుల శాఖడి.డి. రమాదేవి మాట్లాడుతూ నీటి వెలికితీత నియమాలు, నిర్వహణ, ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. నీటి వనరులు వృక్షముల పరిరక్షణ మరియు భూగర్భ, భూ ఉపరితల నీటిని సమర్థవంతంగా వినియోగించుట ద్వారా భూమి జలవనరుల పర్యావరణ ధ్యేయంగా వాల్టా చట్టం - రూపొందించినట్లు తెలిపారు తెలంగాణ రాష్ట్ర భూగర్భ జల శాఖ భూగర్భ జలాల వెలికితీతకు సంబంధించిన విధి విధానాలను పరిష్కరించేందుకు నోడల్ డిపార్ట్‌మెంట్‌గా నియమించబడింధని తెలిపారు వాల్టా చట్టం ప్రకారం రాష్ట్రంలో భూగర్భజలాల వెలికి తీతను క్రమబద్ధీకరించడానికి మరియు భూగర్భజలాల పరిరక్షణకు తెలంగాణ రాష్ట్ర భూగర్భజలాల వెలికితీత నియమాలు, 2023 నియమాలను జారిచేసినట్లు తెలిపారు వీటి ప్రకారం భూగర్భజలాలను వినియోగించే వారు భూగర్భజలశాఖ నుండి విధిగా నిరభ్యంతర

మిగతా 2లో

# కడ నిధులతో చేపట్టిన పనులపై సమీక్షించిన కలెక్టర్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** కడ కింద మంజూరైన నిధులతో నారాయణపేట జిల్లాలో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరే ట్‌లోని తనఛాంబర్‌లో జిల్లాలోని మదూ ్దరు, గుండుమల్, కొత్తపల్లి, కోస్గి మండలాల అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై నారాయణపేట్, వికారాబాద్ జిల్లాల అధికారులతో వేర్వేరుగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నారాయణపేట జిల్లాలోని కోస్గి, మద్దూర్ మండలాలలో ఇంకా చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల గురించి సంబంధిత అధికారుల నుంచి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. . మద్దూరు, కోస్గి మండలాల పరిధిలో మద్దూరు నుంచి లింగాల్ చేడ్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ%శీ%, నారాయణ పేట నుంచి మద్దూర్ వరకు రోడ్డు విస్తరణ, కోటకొండ నుంచి మద్దూరు వరకు, రావుల్ పల్లి నుంచి మద్దూరు వరకు బీటీ రోడ్ల నిర్మాణాలు ఏఏ దశలో ఉన్నాయని ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గుండుమల్, కొత్త పల్లి మండల కాంప్లెక్స్ పనులు ప్రారంభమయ్యాయా లేదా అని సంబంధిత శాఖ అధికారులతో ఆరా తీశారు. ఆయా మండలాలలో విద్యుత్ శాఖ పరంగా ఏర్పాటు చేయాల్సిన సబ్ స్టేషన్లు, రోడ్డు విస్తరణ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా విద్యుస్ స్తంభాల ఏర్పాట్ల గురించి విద్యుత్ శాఖ అధికారులతో చర్చించారు. మద్దూరు, గుండు మాల్, కొత్త పల్లి, కోస్గి మండలాల పరిధిలో మిగిలిన అర్హులను గుర్తించి

మిగతా 2లో

# హైడ్రాను కాస్త వనపర్తి, కృష్ణానది వైపు పంపండి

## ఆ భూ కబ్జాదారునీ భరతం పట్టండి...!

- ఎల్ఆర్ఎస్ గడువును ఏప్రిల్ వరకు పొడిగించండి..
- పెబ్బేరును రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి
- పెబ్బేరు సంత స్థలాలపై సమగ్ర విచారణ జరపాలి
- అసెంబ్లీలో చర్చించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** హైదరాబాదులో యాక్టివ్ గా పనిచేస్తున్న హైడ్రాను కాస్త వనపర్తి నియోజకవర్గం మరియు కృష్ణానది వైపు పంపితే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కబ్జాలకు పాల్పడిన చెరువులను నదులను కాపాడుకుందాం అని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కకు. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెబ్బేరు సంత, వనపర్తి లో దేవాలయ భూములు, అల్లంపూర్ మానవపాడులో కృష్ణానదిని కబ్జా చేసిన కబ్జాదారుల భరతం పట్టేందుకు హైడ్రాను వనపర్తి వైపు పంపించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి శనివారం శాసనసభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని అయన కోరారు మార్చ్ నెల కావడంతో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఉండే ఇన్కమ్ టాక్స్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎల్ ఆర్ ఎస్ చెల్లింపులను ఏప్రిల్ నెల వరకు పొడిగించాలని కోరారు హైదరాబాద్ మహానగరంలో ఇచ్చినటువంటి ఓ టి ఎస్ పద్ధతిని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలు అన్ని మున్సిపాలిటీలకు కూడా వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు నీటిపారుదలకు సంబంధించి డి 8 డి 5, బుద్ధారం రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాలలో చివరి ఆయకట్టు వరకు నీరు చేరడం లేదని దీనిని దృష్టిలో ఉంచుకొని కాలువలలో పేరుకుపోయిన సిల్టును తొలగించాలని ఆయన కోరారు పెబ్బేరు మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ గా మారుస్తూ మరికొన్ని కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ఆయన పేర్కొన్నారు వనపర్తి నియోజకవర్గం లో బైపాస్ రోడ్డుకు, ఖాన్ చెరువు కెనాల్ నిర్మాణాలకు సంబంధించి అటవీశాఖ అనుమతుల సమస్య ఉందని సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు జె ఎన్ టి యు యూనివర్సిటీతో పాటు నియోజకవర్గంలోని పలు ఎస్ సి. ఎస్ టి. బి సి మైనారిటీ వసతి గృహాలు కళాశాలలు అద్దె భవనాలలో ఉన్నాయని వాటికి సొంత భవనాలను ఏర్పాటు చేయాలన్నారు.

# పరీక్ష ప్రశ్నపత్రాలను పరిశీలించి తరలింపు ప్రక్రియను చేపట్టండి

**- డీఈఓ రమేష్ కుమార్**



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో పదో తరగతి పరీక్షలు అత్యంత పారదర్శకంగా సజావుగా కొనసాగుతున్నాయని, రెండోవ రోజు, శనివారం సేకండ్ లాంగ్వేజ్ హిందీ పరీక్ష 60 కేంద్రాల్లో సాఫీగా జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. నేటి హిందీ పరీక్షకు 10,551 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 10,527 మంది విద్యార్థులు హాజరయ్యారని,24 మంది విద్యార్థులు నేటి హిందీ పరీక్షకు గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 99.77 హాజరు శాతం నమోదైనట్లు డిఈఓ తెలిపారు. పరీక్షల నిర్వాహణలో భాగంగా శనివారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి ఉదయం 8 గంటలకు సీయస్,డివోలతో వైర్లెస్ సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ పరీక్షల విధి నిర్వాహణలో పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియ అత్యంత కీలకమని, ఏ రోజు పరీక్ష ఆరోజు నిర్వహించే ప్రశ్నపత్రాలనే తరలించాలని, ప్రశ్నపత్రాల తరలింపు చేసే సందర్భంలో డబ్బాలపై కోడ్ నెంబర్ లను ఒకటికి రెండు సార్లు సరిచూసుకొని మాత్రమే తరలింపు ప్రక్రియను నిర్వహించాలని డిఇఓ సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలకు గురి చేయకుండా సబ్జెక్టుల వారిగా పరీక్షల నిర్వహణ చేపట్టాలని డిఇఓ సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకీ సేల్ ఫోన్ తీసుకుని రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. నేటి పరీక్షలను అత్యంత పారదర్శకంగా సజావుగా జరిగేలా జిల్లా వ్యాప్తంగా ఫయింగ్ స్కడ్ బృందాలు 33 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షలను ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి చూసి రాతల కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్ రావు, మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, శంకర్ నాయక్, చంద్రుడు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్ సెక్షన్ క్లర్క్ సాయి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
23 మార్చి 2025

## నేడు పేటలో విద్యుత్‌కు అంతరాయం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణం లో ఆదివారం 23 న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ లైన్లపై ఉన్న ప్చెట్ల కొమ్మలను తొలగించి నున్నట్లు అందుకుగాను విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ. మహేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని యాగిరి రోడ్డు ఫీడర్, చిల్డ్రన్స్ ఆసుపత్రి, సత్యసాయి ఫీడర్ లపై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం చేపట్టి నందుకు విద్యుత్ వినియోగదారులు , వ్యాపార సముదాయా యజమానులు ఈ విద్యుత్ అంతరానికి సహకరించాలన కోరారు

## నేడు చారకొండలో విద్యుత్‌కు అంతరాయం
## - మండల విద్యుత్ శాఖ ఏఈ జానకిరాం నాయక్

**చారకొండ: మేజర్ న్యూస్** చారకొండ మండల కేంద్రంలో రోడ్డు మరమ్మత్తుల కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ కు అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ శాఖ ఏఈ జానకిరాం నాయక్ శనివారం ఒకప్రకటనలో తెలిపారు. విద్యుత్ అధికారులకు, సిబ్బందికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఈసందర్భంగా ఏఈ జానకి రామ్ నాయక్ కోరారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన సంగమ పాఠశాలలో కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆనంతరం విద్యార్థులు కలెక్టర్‌గా, జిల్లా విద్యాశాఖాధికారిగా, మండల విద్యాధికారిగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ నేటి విద్యార్థులను రేపటి బావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యా యులదని ,సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర మహోన్నతమైనదన్నారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి విద్యను బోధించి తీరు పట్ల విద్యార్థులు లక్ష్యం ఏర్పరచుకుని ఆ దిశగా అహర్నిశలు శ్రమించి ఇష్టంతో చదువుకుని భవిష్యత్తులో గొప్ప స్థానాలకు చేరుకోవాలన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ షీలా, ఉపాధ్యాయు బృందం మంజునాథ్, శరణమ్మ ,రాజేశ్వరి ,ప్రభు, అప్సర ,బాహ్య ,సుజాత, పార్వతి ,గాయత్రి ,విష్ణు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంప్యూటర్ విద్య చాలా అవసరం



**గండీడ్ మేజర్ న్యూస్:** చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రాం ఎంతో ఉపయోగపడుతుందని మండల విద్యాధికారి జనార్ధన్ అన్నారు.శనివారం ఎఫ్ఎల్ ఎన్- ఏఎక్స్ఎల్ ల్యాబ్ ను గండీడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి జనార్ధన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు కంప్యూటర్ విద్యను నేర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, చెన్నారెడ్డి,మాజీ ఎంపిటిసి బాలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కడ నిధులతో చేపట్టిన పనులపై సమీక్షించిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

వారికి గృహజ్యోతిని అమలు చేయాలని ఆమె ఆదేశించారు. కోస్గి మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రధాన రహదారి విస్తరణ. అంతర్గత రహదారుల నిర్మాణాల గురించి అడిగారు. పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. మద్దూరు, కోస్గి మండలాల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రోడ్ల విస్తరణ పనుల విషయంలో పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి శాఖల ఇంజనీయర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయత్ రాజ్ శాఖ ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ వసంత్ నాయక్, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ రాములు, విద్యుత్ శాఖ డి.ఈ. నరసింహారెడ్డి, పీ ఆర్, ఆర్ అండ్ బి ఏఈలు, టీజీ ఎం ఐ డి సి అధికారి పాల్గొన్నారు.

## సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

(మొదటిపేజీ తరువాయి)

పత్రం పొందాలిఅని తెలిపారు భూగర్భ జలాలను వాడుకునే అన్ని పరిశ్రమలు నిబంధనలకు అనుగుణంగా గ్రౌండ్ వాటర్ ఎక్స్‌ట్రాక్షన్ చార్జెస్ ను చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. భూగర్భ జలాల వెలికితీత కోసం నిబంధనల ప్రకారం షరతులతో కూడిననో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారి చేయనున్నట్లు తెలిపారు ఏదైనా ఎన్ఓసి షరతులను ఉల్లంఘించిన సందర్భంలో, దరఖాస్తుదారు. టీజీ వాల్టా రూల్ - 26 ప్రకారం జరిమానాలను చెల్లించవలసి ఉంటుందని తెలిపారు రిగ్గు యాజమానులం దరు వారి యొక్క వాహనములను తప్పనిసరిగా భూగర్భ జల శాఖ వారి వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు దీనివలన జిల్లాలో లేకుండా అక్రమంగా డ్రిల్లింగ్ చేయడం కట్టడి చేయబడుతుందని అన్నారు సమర్థవంతమైన అమలు కోసం విజిలెన్స్ కమిటీ:ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు భూగర్భ జలాల అక్రమ వెలికితీత మరియు రవాణాకు పాల్పడే యంత్రాలు లేదా వాహనాన్ని సీజ్ చేయడానికి జిల్లాలోని కి అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) మండల తాసిల్దార్ తోపాటు పోలీస్ అధికారులు తోపాటు అధికారులను నిబంధనల ప్రకారం అధీకృత అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు .ప్రపంచ జలవనరుల దినోత్సవం 2025 బుక్ లెట్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు జిల్లాలో నీటి సంరక్షణ స్థిరమైన నీటి నిర్వహణలో గణనీయమైన కృషి చేసిన వ్యక్తులు, పాఠశాలలు మరియు కమ్యూనిటీ సమూహాలను గుర్తించి కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి.అర్.డి.ఓ నర్సింహులు,డి.ఎఫ్. ఓ సత్యనారాయణ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణు గోపాల్,డి.పి.అర్. ఓ శ్రీనివాస్, భూగర్భ జల శాఖ జియాలజిస్ట్ లు లావణ్య. ధీరజ్ కుమార్, ద్వారకానాథ్, శ్రీనివాస్ లు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు

**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడెం మండలం చలివేంద్రంపల్లి గ్రామానికి చెందిన సాయివోని రాములు(50) తన మోటార్ సైకిల్ పై ఈనెల 21వ,తేదీన మండల పరిధిలోని కొల్లూర్ గ్రామం నుండి చలివేంద్రంపల్లికి వెళ్తుండగా వెనకనుంచి ఒక కారు (నంబర్ టీఎస్06 ఈహెచ్ 3677) అతివేగంగా జాగ్రత్తగా, నడుపుతూ రాములు మోటర్ సైకిల్‌ను ఢీకొట్టగా,తలకు కాళ్లకు గాయాలయ్యాయి ,రాములు ప్రస్తుతం అపస్మారక స్థితిలో హైదరాబాద్ కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు, ఈప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని డ్రైవర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రాములు భార్య అనసూజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## రక్తదాన శిబిరంను విజయవంతం చేయండి
## - క్యాంపు ఆర్గనైజర్ డాక్టర్ మణికంఠ గౌడ్



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆవరణలో మెగా అభిమాన సంఘం నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు మెగా రక్తదాన వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగి 45 కేజీల బరువు ఉన్న యువతీ,యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయగలరని నారాయణపేట జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్‌కిషన్ కోరారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులతో పాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున రక్తదానం చేయాలని రామ్ కిషన్ కోరారు. మీరు ఇచ్చే ఒక రక్తం ముగ్గురు ప్రాణాలను కాపాడుతుందని ప్రభుత్వ హాస్పిటల్ లో రక్తహీనత, గర్భిణీ తల్లులకు అత్యవసర సమయంలో ఎంతో సహాయపడుతుందని ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ కిషన్, క్యాంపు ఆర్గనైజర్ డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. మరిన్ని వివరాలకు 9866841185, 7093810825 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత ..కేసు నమోదు : ఎస్సై రామ్ లాల్ నాయక్



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్** , మండల పరిధిలోని పల్లమర్రి గ్రామ సమీపంలోని ఊక చెట్టు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నరని సమాచారం తెలవడంతో తెల్లవారుజామున పోలీస్ సిబ్బందితో వెళ్లి ట్రాక్టర్లను తనిఖీ చేయడంతో ఎలాంటి అనుమతులు లేకపోవడంతో 5 ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై రామ్ లాల్ నాయక్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పల్లమర్రి గ్రామ సమీపంలో గల ఊక చెట్టు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా జనార్ధన్ శంకర్ మోహన్ రాజు కుమార్ లకు చెందిన 5, ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన



**మక్తల్ మేజర్ న్యూస్** జల సంరక్షణ దినోత్సవం పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని న్యూ నోబెల్ టాలెంట్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులను పాలమూరు మయూరి ఈకో పార్క్ కు విహారయాత్ర తీసుకెళ్లి చెట్లు, మొక్కలు, నీటి పొదుపు పై వివరించారు. నీటిని చాలా జాగ్రత్తగా సంరక్షించాలని, నీటిని వృథా చేయరాదని సూచించారు. ప్రతి ఒక్కరి చేత నీటిని పొదుపు చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. డైరెక్టర్ నాగరాజు,ప్రిన్సిపాల్ నిర్మల్ , డైరెక్టర్ నింగప్ప, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటేనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏమి కావాలి...?
## - బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ ఒక్కటేనని బి ఆర్ ఎస్ ఒక వైపు, కాదు కాదు బి ఆర్ ఎస్,బిజెపి ఒక్కటే నని కాంగ్రెస్ పార్టీ నాయకులు పదే పడే విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలు ఒక్కటే నని ఆరెండు పార్టీల ముఖ్య నాయకులు ఒకే వేదిక పెంచుకోవడమే నిదర్శనమని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ చెన్నై ఐటీసీ చోళ హెూటల్లో భేటీ కావడం ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. వీరిద్దరితో పాటు తమిళనా డు సీఎం స్టాలిన్, కేరళ సీఎం పినారయి విజయన్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివ కుమార్ పంజాబ్ ఆప్ నేత ఉన్నారని అన్నారు. వీరంతా దేశం కోసం ప్రజల కోసం పని చేస్తున్న బిజెపిని అడ్డుకోవా లని పని చేస్తున్నాయని అన్నారు .ప్రజలు వాస్తవాన్ని గుర్తించి ఆయా పార్టీల కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

## అక్రమ అరెస్టలతో ప్రజా పాలనను కొనసాగించలేవు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ధరూర్ మేజర్‌న్యూస్:** బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ధరూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేష్ నాయుడు, అబ్రహం, రవీందర్లను ధరూర్ మండల పోలీసులు అరెస్ట్ చేశారు. వారు మాట్లాడుతూ ఏ చిన్న కార్యక్రమం అయినా అరెస్టులతో ఆగమాగం అవుతున్న రేవంత్ రెడీ ప్రభుత్వం ఇదేనా ఇందిరమ్మ పాలన అంటే ఇందిరమ్మ పాలన అంటే అక్రమ అరెస్ట్ లేనా ప్రజా పాలన లేదా అక్రమ అరెస్టులే మీ పరిపాలన ఎజెండా నా రేవంత్ రెడ్డి చెప్పాలి.అడుగడుగునా అక్రమ అరెస్టులతో ముందుకు సాగుతున్న రేవంత్ సర్కార్ సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నాడు కేవలం 12000 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసినాడు.అదేవిధంగా విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తా అని చెప్పి మోసం చేసినాడు.ఇంతవరకు కాలేజీ విద్యార్థులకు స్కాలర్షిప్లు గాని ఫీజు రియంబర్స్మెంట్ కానీ ఇవ్వలేదు అని వారు అన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



**వెల్దండ మేజర్ న్యూస్.** అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని. బిఆర్ఎస్పి.మండల అధ్యక్షులు జంగిలి యాదగిరి అన్నారు. శనివారం బి ఆర్ఎస్.రాష్ట్ర పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి పిలుపునివ్వడంతో ముందస్తుగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు యాదగిరి. తో పాటు పలువురి టిఆర్ఎస్ నాయకులని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పాలనలో. ప్రశ్నిస్తే అరెస్టులు. చేయడం సిగ్గుచేటు అని. ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని. వారు డిమాండ్ చేశారు అరెస్ట్ అయిన వారిలో. మాజీ ఉపసర్పంచ్ నిరంజన్. నాయకులు. లింగం. శేఖర్. శ్రీనివాసులు. సైదులు. ఉన్నారు

## ఉమామహేశ్వరంలో నిర్వహించే నిత్య అన్నదానానికి దాతల విరాళం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** దేవరకొండకు చెందిన లోటవత్ లక్ష్మి బీమా నాయక్ కుటుంబ సభ్యులు శనివారం అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తరముఖ ద్వారా అయినా శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రాన్ని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం దినదిన అభివృద్ధి చెందుతుందని,శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బీర%శీ% మాధవరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి బాగా జరుగుతుందని ,ఇక్కడ అనునిత్యం ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా నిత్య అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నందుకు వారు సంతోషం వ్యక్తం చేస్తూ ఉమామహేశ్వర దేవస్థానం లో నిత్యాన్నదానానికి తమ వంతుగా 25000బి(ఇరవై అయిదు వేల రూపాయలు ) విరాళం అందించారు,వారికి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బీర%శీ% మధవరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, అనంతరం మిరాల అందించిన దాత దంపతులను శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సతీష్, లక్ష్మయ్య దేవస్థానం సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## 24న జాతర కోసం తై బజార్, టెంకాయల టెండర్లు

**లింగాల, మేజర్న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలో ఎంతో ప్రశస్థిగల పురాతనమైన శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో ప్రతి ఏడాది శ్రీరామనవమికి నిర్వహించే బ్రహ్మోత్సవాలను (లింగాల జాతర) సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టినట్టు ఆలయ కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఎంతో వైభవంగా నిర్వహించే శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల లింగాల జాతరలో టెంకాయలు అమ్ముకొనడానికి, తై బజార్ బజార్ వసూలుకై ఈనెల 24 న గ్రామపంచాయతీ కార్యాలయంలో టెండర్లు, వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున గ్రామ పెద్దలు, భక్తులు,వ్యాపారస్థులు అధిక సంఖ్యలో పాల్గొని టెండర్ ని విజయవంతం చేయగలరని కోరారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

### - యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 25 న కల్వకుర్తి పట్టణంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్నటువంటి జాబ్ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్ తెలిపారు. శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని యంగంపల్లి ,జిల్లెల్ల ,మార్చాలా, కురుమిద్ద, జీడిపల్లి తండా, జీడిపల్లి వెంకటాపూర్, వెంకటాపూర్ తండా, ఎల్లికట్ట తండా, ఎల్లికట్ట, తోటపల్లి, బెక్కెర గ్రామాలలో సుంకిరెడ్డి జాబ్ మేళా పోస్టర్లను స్థానిక ప్రజలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 25న నిర్వహించబోయే జాబ్ మేళాలో 50 కి పైగా కంపెనీలతో పాటు 5000 కు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని, నియోజకవర్గ నిరుద్యోగులకు, యువతకు సుంకిరెడ్డి జాబ్ మేళా అనేది ఒక వరమని తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య ను రూపుమాపే దిశగా సొంత ఖర్చులతో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నటువంటి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రవి, శ్రీహరి,జంగయ్యగౌడ్, యాదయ్య, ప్రేమ్ కుమార్, సురేష్ , అంజి, రమేష్, ఐలేన్, మల్లేష్, కురుమూర్తి, శంకర్, తిర్పతయ్య, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్:** చిట్యాల గ్రామపం చాయతీ కి ఎ న్ ఆ ర్ ఈ జీ ఎ న్ పథకం కింద సీసీ రోడ్డు పనులకు మంజూరైన పది లక్షల రూపాయల విలువ గల పనులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనులను ప్రారంభిస్తూ నిధులను మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రఘుపతిరావు, వెంకటస్వామి, నాగరాజు, వెంకటయ్య, విజయ్ కుమార్, మాలదాసు, తదితరులు పాల్గొన్నారు.

## జల దోపిడిని అడ్డుకోవాలి : పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** జల దోపిడిని అడ్డుకోవాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని యుటిఎఫ్ భవనంలో పాలమూరు అధ్యయన వేదిక, కల్వకుర్తి జేఏసీ ఆద్వర్యంలో జల దోపిడిపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని అడ్వకేట్ వెంకట్గౌడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, ఇరిగేషన్ నిపుణులు కేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1956 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు విషయంలో పాలమూరు జిల్లా రైతాంగానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన స్వరాష్ట్రంలో కూడా పాలమూరు జిల్లా కు అదే దుస్థితి నెలకొందన్నారు, కండ్లమందే మన దక్కాల్సిన నీటిని పట్టపగలే నల్లగొండ జిల్లాకు తరలించుక పోతుంటే అడ్డగించాల్సిన 14 మంది ప్రజాప్రతినిధులు నోరు మెదపడంలేదని రాఘవాచారి ప్రశ్నించారు, వలసల జిల్లా, లేబర్ జిల్లాగా ఉన్న పాలమూరు రిజర్వాయర్ల జిల్లాగా మారేదెన్నడని రాఘవాచారి అన్నారు, నీటిని నల్లగొండ జిల్లాకు తరలించుక పోతున్న విధానాన్ని వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు, ఇప్పటికైనా ఈ ప్రాంత వాసి అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు జిల్లా పై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ప్రాంత రైతాంగానికి న్యాయం చేయాలని ఆయన కోరారు, ఈ సమావేశం లో జేఏసి చైర్మన్ సదానందం గౌడు సిఐటియు ఆంజనేయులు, కెవిపిఎస్ పరశురాములు, బిజెపి బాబీ దేవ్, సిపిఐ పరశురాములు, బిఎస్పి అంజి ,బీసీ సబ్ ప్లాన్ రాజేందర్ ,గోపాల్, సైదులు యాదవ్ తెలంగాణ ఉద్యమకారులు బాలయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.

## కోటకొండను మండలం చేసి సిఎం మాట నిలుపుకోవాలి : బీజేపీ డిమాండ్, కలెక్టర్కు బిజెపి వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం కోటకొండ గ్రామాన్ని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కోట కొండను మండ లంగా ప్రకటించి ఎమ్మెల్యే ,సి ఎం రేవంత్ రెడ్డి హామీని నిల బెట్టుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు కేంచే. శ్రీనివాసు లు డిమాండ్ చేశారు. నారా యణ పేట మండలం లోని కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని బీజేపీ నాయ కులు శనివారం కలెక్టర్ కు వినతి పత్రం సమ ర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కేంచే శ్రీనివాసులు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తర్వాత పరిపాలన సౌలభ్యం చిన్న జిల్లాలు,కొత్త మండలాలు చేశారు.కానీ కోటకొండ గ్రామా న్ని మండలంగా చేయడంలో అధికారులు, ప్రభుత్వం విఫల మైందని అన్నారు.అది సాధిం చాలని కోటకొండ పరిసర గ్రామంలో రాజకీయ పార్టీల ను పక్కనపెట్టి 154 రోజులు నిరసన దీక్షలు చేప ట్టిన ఫలి తం లేకుండా పోయింద న్నారు.ప్రస్తుతం ముఖ్య మంత్రి ఎన్నికలలో ఈ ప్రాంతంలో పర్యటిస్తూ మేము అధికారం లోకి నెల రోజుల లోపు గార్లపాడు, కోటకొండ, కాన్ కుర్తి గ్రామాలను మండ లాలుగా ప్రకటిస్తామని హామీ ఇచ్చి మా ప్రాంత ప్రజలకు ఆశచూపి గద్దెనెక్కి హామీ మరిచిపోయారని విమ ర్శించారన్నారు. ప్రాంత ప్రజలకు నిరాశ మిగిల్చిందనీ అన్నారు.ఇప్పటికైనా పరిపా లనను దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన మాట నిలుపుకొని అన్ని అర్హతలున్న కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి మెడిక ల్ కళాశాల ప్రారంభో త్సవ కార్యక్రమంలో ఎంపీ డికె అరు ణమ్మ మండల ఆవశ్యక త దానికొరకు పోరాడుతున్న విధానాలను అప్రాంత పరిస్థి తులనుతెలియజేయడం జరిగిందన్నారు.అయిన ప్రభు త్వంలో చలనం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎంఎల్ఏ ,ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని అర్హతలు ఉన్న కోట కొండ ను వెంటనే మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో కొంగారి రాములు, వేపూరు రవి, సాకలి రామకృష్ణ,కావాలి నర్సింలు,బొక్కి బాలరాజు, సాకబాలస్వామి, బాలప్ప, గోవర్ధన్, వేపూర్ నర్సిరెడ్డి, రఘు,సూర్తి సాయి, సాకాలి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల విధుల్లో అలసత్వం వహించొద్దు : డీఈఓ రమేష్ కుమార్




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలలలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ సూచించారు అచ్చంపేట పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, శ్రీ చైతన్య, శ్రీ కాకతీయ పాఠశాలల పరీక్షా కేంద్రాల్లో రెండో రోజు జరుగుతున్న పదవ తరగతి హిందీ పరీక్షల నిర్వహణ తీరును శనివారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ పరిశీలించారు ఈ సందర్భంగా డిఇఓ పరీక్షల నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే,వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్,అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి రెండోవ రోజు పరీక్షలకు మొత్తం 10,551 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 10,527 మంది విద్యార్థులు హాజరయ్యారని, 99.77 హాజరు శాతం నమోదయ్యిందని,24 మంది విద్యార్థులు నేటి హిందీ పరీక్షకు గైర్హాజరైనట్లు డీఈవో రమేష్ కుమార్ తెలిపారు.ఆయన వెంట అచ్చంపేట మండల విద్యాధికారి జీవన్ కుమార్, స్ట్రాంగ్ టీచర్ రఘు వర్ధన్ రెడ్డి ఉన్నారు

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

### - గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుంది అని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు. శనివారం గండీడ్ మండల కేంద్రంలో ఎస్సీ సబ్ ప్లాన్ 10 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం,వెన్నచేడ్ గ్రామంలో 5 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం,పగిడ్యాల గ్రామంలో 5 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. సిసి రోడ్ల నిర్మాణం,డ్రైనేజీ నిర్మాణంతోపాటు,అన్ని మౌలిక వసతులను కల్పిస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం త్వరలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పుల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆశన్న, నాయకులు చిన్నయ్య, చెన్నారెడ్డి, పులిందర్ రెడ్డి, మల్కయ్య, మోహన్ రెడ్డి,కృష్ణారెడ్డి,చెంచు అంజిలయ్య, భగవంతు రెడ్డి, గుముడాల చెన్నయ్య,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE ON MISSING OF ORIGINAL DOCUMENT**

This is to inform that the general public that Smt. **S.Rajamani W/o. Narshimulu,** Age 48 years, R/o. H.No. 3-54 Gaddegudem Village, Devarakadra Mandal, Mahabubnagar District has approached the bank for financial assistance by mortgaging his bellow mentioned property informed the bank the original link document no. **6471/1989** which are link document to his title deed pertaining the said property are missing and the said of property is free foam encumbrance. If anybody got any right over the said property or objections for sanction of loan to him on the security of said property, they may give their objections within one week from today in case, no such objections are received the request of Smt. S.Rajamani for sanction of loan one the security of below property will be considered by treating that there are no objections or third party claims over the said property. If anybody got custody of above said original link document, the same may be return to him.

**Schedule for property**

Residential home bearing no. 27-130/1,New No. 29-126/7/1, Sy.No.48 an extent of 41 sq.yds situated at village safilguda, Malkajgiri Municipality, Vallabhanagar Revenue Mandal, Medchal -Malkajgiri District and **bounded as follows: East:** Open to Sky **West:** Common Passage **North:** Common Staircase & G -1 **South:** Open to Sky

**G. RAMESH, ADVOCATE,**
**O/o. Flat No. 104, Uday Krishna Enclave,**
**East Anand Bagh, Malkajgiri,**
**Secunderabad-500 047. Cell: 9392449959**

Date 23-03-2025

సూర్య
www.suryaa.com
ఆదివారం
23 మార్చి 2025

# సామాజిక సేవా దృక్పథంతో విశిష్ట సేవలు ఆదర్శనీయం

## - డాక్టర్ నూకల శంకర్ బాబును సన్మానించిన రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు హరికృష్ణ



**లింగాల, మేజర్‌న్యూస్:** సామాజికసేవా దృక్పథంతో విశిష్ట సేవలు అందించడం ఆదర్శనీయమని తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతి శాఖ సంచాలకులు, రవీంద్ర భారతి ఆడిటోరియం పర్యవేక్షకులు మామిడి హరికృష్ణ అన్నారు. సామాజిక కార్యకర్త నూకల శంకర్ బాబును రవీంద్రభారతిలో శనివారం ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా సామాజిక సేవా దృక్పథంతో విశిష్ట సేవలు అందిస్తూ రాష్ట్ర జాతీయ స్థాయిలో పురస్కారాలు సత్కారాలు అందుకుంటూ డాక్టర్ శంకర్ బాబు అందరికి స్ఫూర్తిదాయకంగా నిరుస్తున్నారని అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలంలోని ధారారం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త డాక్టర్ శంకర్ బాబు పుట్టిన గడ్డపై మమకారంతో మాతృదేశ మాతృభూమి రుణం తీర్చుకోవడానికి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రాజమనేమ్మ ఫౌండేషన్ పేరిట సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందడం గర్వకారణం అని అన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన నాయకులు



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీస్ నిధుల ద్వారా సీసీ రోడ్డు నిర్మాణ పనులను ముఖ్యఅతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సరస్వతి భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి విజయ మోన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు భీమన్న యాదవ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు పరశురాములు, వేగనాత్, శ్రీనివాసులు, జగదీష్, శేఖర్, రాములు, బుచ్చన్న, పౌలు, శ్రీనివాసులు గౌడ్, పాల్గొన్నారు

## నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన ప్రతి నీటి బొట్టు చాలా విలువైనది



**మద్దూరు మేజర్ న్యూస్ :** జల సంరక్షణ దినోత్సవం పురస్కరించుకొని శనివారము కొత్తపల్లి మండల%శీ% నిడ్జింత గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు, నీటి పొదుపు పై వివరించారు. నీటిని చాలా జాగ్రత్తగా సంరక్షించాలని, నీటిని వృథా చేయరాదని సూచించారు. ప్రతి ఒక్కరి చేత నీటిని పొదుపు చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## జామ మసీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందు



**అమరచింత, మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని శనివారం అమరచింత మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ కుటుంబ సభ్యులు ముస్లింలకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. పట్టణంలోని జామా మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో టిపిసిసి కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ హాజరై ముస్లింలకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ముస్లింలతో ప్రత్యేక ప్రార్థనలను చేశారు. ముస్లింలందరూ రంజాన్ వేడుకల సందర్భంగా ముస్లింలు చేస్తున్న ఉపవాస దీక్షలను కొనసాగిస్తున్న వారందరూ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోసిరి గారి విష్ణు, హనుమంతు నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, ముస్లిం పెద్దలు ఖాజా హుస్సేన్, రఫీ, తౌఫిక్, కాశీం, అన్సార్, అక్బర్, సిద్ధిక్, అశ్వక్, తాజుద్దీన్, జిలాని, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర సంఘం ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రం లోని తెలంగాణ చౌరస్తాలో శనివారం కుమ్మరసంఘం మరియు అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో తొలి తెలుగు చక్రవర్తి శాలివాహన శక సృష్టికర్త శాలివాహనుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న మాట్లాడుతూ శాలివాహన చక్రవర్తి ఒక నిరుపేద కుమ్మర కుటుంబంలో జన్మించి తల్లి పెంపకంలో పెరిగిన శాలివాహనుడు దినదిన అభివృద్ధి చెంది మొట్టమొదట విక్రమాదిత్యుని ఓడించి రాజ్యాధికారాన్ని ఛేదించుకున్న తర్వాత వెనుతిరగకుండా చిన్నచిన్న రాజ్యాలపై విజయం సాధిస్తూ దక్షణ భారతదేశాన్ని ఏక చత్రాధిపత్యంగా ఏలినటువంటి గొప్ప చక్రవర్తిగా చరిత్ర కు ఎక్కినాడన్నాడు. తదనంతరం సామ్రాజ్యని పరిపాలించిన అతని కుమారుడైన గౌతమీపుత్ర శాతకర్ణిగా ఉన్న రాజు వారి తండ్రి పేరు పై శాలివాహన శకంగా ప్రకటించడం జరిగిందనన్నారు.. ఆ శాలివాహన శకం ఆరంభము నుండే ఉగాది ప్రారంభమైందని అప్పటినుండే మనకు నిజమైన నూతన సంవత్సరమని పండితులు మరియు చరిత్ర చెబుతోంది అని మాట్లాడుతూ ,శాలివాహన చక్రవర్తి వంశం దాదాపుగా 400 సంవత్సరాల పైబడి పరిపాలించినట్లు చారిత్రిక ఆధారాలున్నాయని బుగ్గన్న అన్నారు.అంతా గొప్ప మహనీయుని జయంతి ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతు అదేవిధంగా మహబూబ్ నగర్ పట్టణంలో శాలివాహన చక్రవర్తి విగ్రహం ఏర్పాటు చేయాలని మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డిని ఇదివరకే కోరడమైనది అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారన్నారు.కులవృత్తిపై ఆధారపడిన కుమ్మరులకు అధునాతన మిషన్లను సబ్సిడీ ద్వారా ప్రభుత్వము అందజేసి జీవనోపాధి మెరుగుపడే విధంగా ఆదుకోవాలని కోరుతూ కుమ్మర కులవృత్తిపై ఆధారపడిన వారికి కరెంట్ రాయితీ కలిగించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని బుగ్గన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వి.రామచంద్రయ్య ,జిల్లా కోశాధికారి రవి శేఖర్ ,బీసీ సభ రాష్ట్రఅధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ ,బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు సారంగి లక్ష్మీకాంత్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టుగాడి ప్రభాకర్, యాదవ సంఘం అధ్యక్షులు సత్యం యాదవ్, కుమ్మర సంఘం మహబూబ్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు నాగప్ప ,ప్రచార కార్యదర్శి రవికుమార్, సలహాదారులు నరసప్ప, ఉప సర్పంచ్ వెంకటయ్య, డీలర్ రాజు ,టి కే నాగరాజు, మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు మాసయ్య ,ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, జడ్చర్ల నియోజకవర్గం యూత్ కన్వీనర్ పవన్ ,బాలనగర్ మండల గౌరవ అధ్యక్షులు వెంకటయ్య ,మూసాపేట మండల అధ్యక్షులు బాలచందర్, గాజులపేట రామచంద్రయ్య ,అడ్డాకుల మండల అధ్యక్షులు రాములు, సీసీ గుంట మండల అధ్యక్షులు ఎర్ర వెంకటయ్య , బుచ్చన్న మల్లేష్ ,నరేందర్ ,నరేష్ , వివిధ కుల సంఘాల ప్రతినిధులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు

# నీటి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్



**కృష్ణ మేజర్ న్యూస్:** భవిష్యత్ తరాలకు అవసరమైన తాగు,సాగు నీరును అందించాలంటే నీటి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్ అన్నారు. శనివారం మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల 1 నుంచి 5 వ తరగతి విద్యార్థుల ద్వారా గ్రామ పురవీధుల గుండా నీటి పొదుపు, నీటి ఆవశ్యకత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జలమే జీవనాధారం.. జలము లేనిదే సమస్త జీవ కోటికి మనుగడ లేదని అసలు జీవ పరిణామం ప్రారంభమైందే సముద్ర గర్భంలో అంతటి ప్రాధాన్యత కలిగిన జల ప్రాముఖ్యత, నీటి వినియోగం నీటి సంరక్షణను గ్రామ ప్రజలకు వివరించారు. రోజురోజుకి పెరుగుతున్న భూతాపంతో అవసరాలకు మించి నీటిని వృధా చేయడం వంటి చర్యలు వల్ల జీవజాతికి నీటి కొరత ఏర్పడుతున్నదన్నారు. వర్షపు నీటి నిల్వ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, జలవనరును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్ని వర్షపు నీటి ద్వారా భూగర్భ జలాలను పెంచాలని నీరు వృధా చేయకుండా నీటినీ పొదుపుగా, జాగ్రత్తగా వాడుకోని భవిష్యత్ తరాలకు నీరందించాలని సలహా సూచనల సూచించారు. ఆనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో నీటి పొదుపు పై విద్యార్థులు ,గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, ప్రధానోపాధ్యాయులు భారతి, జ్యోతి ,పద్మావతమ్మ, రవికుమార్ ,వాలంటీర్ నిజగుణ శివయోగి, సోఫీ, భౌజన సిబ్బంది నర్సమ్మ ,పద్మమ్మ ,చాంద్ బి ,సురేష్ , గ్రామస్తులు హనుమంతు ,మారెప్ప ,ఎండి మౌలా, విజయ్ మోహన్ రెడ్డి, బషీర్ ,వీరేష్, రాజేష్ ,హుస్సేన్, గుండప్ప ,తాయప్ప ,ఆశన్న, బాలప్ప, హెల్త్ సిబ్బంది పద్మమ్మ , నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజుల కాలం నాటి చరిత్రఆత్మకమైన కొత్త బావి కట్టడాలను కాపాడుకుందాం

## - సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా రాజుల కాలం నాటి సంస్థానాదిశులకు చెందిన ((కొత్త బావి)) సంరక్షించాల్సిన బాధ్యత అందరిది!! అన్య క్రాంతంనికి గురైన ఇ బావిని తమ ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ అనుమతి లేకుండా బావి చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించ తలపెట్టిన సందర్భంలో గతంలో మున్సిపల్ కమిషనర్ కి జనవరి మాసంలో కలెక్టర్ దృష్టికి తీసుకొని పోగా నేటి వరకు ఎటువంటి ప్రభుత్వ పరంగా కార్యాచరణ స్పందించకపోవడం వలన మాజీ మున్సిపాలిటీ చైర్మన్ జి వేణుగోపాల్ స్థానిక రాజకీయ నాయకుల అండతో బావిని మట్టితో కూల్చడానికి కార్యాచరణ రూపొందించడాని అక్రమ మట్టితో బావిని పూడ్చుచున్నాడు. ఇట్టి విషయం ద్వారా తెలియజేస్తూ సంస్థానా దిశల కాలంనాటి కట్టడాలను బావులను పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారన్నారు తక్షణమే రాజుల కాలం నాటి చరిత్రాత్మకమైన కట్టడాలను కబ్జాదారుల నుండి రక్షించాలని అన్నారు లేనిపక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అక్రమ కట్టడాన్ని నిలిపివేసి చిట్టుముట్టు ఫెన్సింగ్ చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు . కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు మోహన్ రావు. వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శంకర ప్రభాకర్ పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శుభాన్. తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజ్. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్. ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్. ఏఐఎస్ఎఫ్ ప్రవీణ్. బి ఆర్ ఎస్ వాల్మీకి, కోళ్ల హుస్సేన్ సిపిఐ రంగన్న తదితరులు ఉన్నారు.

# నీటి పొదుపు పై విద్యార్థులకు అవగాహన : మీర్జాపూర్‌లో ప్రపంచ జల సంరక్షణ దినోత్సవం



**కోస్గి మేజర్ న్యూస్:** సజల జీవజాతుల మనుగడ నీటి పైనే ఆధార పడి ఉందని, ప్రతి జీవికి నీరే ప్రాణాధారమని యంగ్ ఎర్త్ లీడర్స్ సమన్వయకర్త వార్ల మల్లేశం అన్నారు.శనివారం ప్రపంచ నీటి సంరక్షణ దినోత్సవం పురస్కరించుకుని కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో ఎర్త్ క్లబ్ ఆధ్వర్యంలో నీటి పొదుపు – ఆవశ్యకత అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ నాగరికత కూడా నీటి ఒడ్డునే మొదలైందని గుర్తు చేశారు. రోజురోజుకీ పెరుగుతున్న భూతాపం, అడవుల నరికివేత, అవసరాలకు మించి నీటిని వృధా చేయడం వంటి చర్యల వల్ల జీవ జాతికి నీటి కొరత ఏర్పడుతున్నదని అన్నారు. వర్షపు నీటి నిల్వ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, జలవనరులు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందనిఅన్నారు. చెరువులు కుంటల్లోకి వర్షం నీటిని మళ్లించి భూగర్భ జలాలను పెంచాలని సూచించారు. అంతకుముందు పాఠశాలలో లోని ఇంకుడు గుంతకు విద్యార్థులు మరమ్మత్తు చేశారు. లికేజి అవుతున్న కుళాయిలను, వాటర్ ట్యాంక్ ను రిపేర్ చేసి నీటి వృధాను నివారించాలని అన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులలో వరద నీరు నిలువ చేస్తున్న తీరును వాటి లాభాలను వీడియో ప్రదర్శన ద్వారా తిలకించారు. అనంతరం నీటిని పొదుపు చేస్తామని వృధా ను అరికాడతామని ప్రతిజ్ఞ చేశారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బండమీ తండాకు చెందిన కాట్రావత్ బూరెమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న పెద్దపల్లి వెంకటయ్య మేస్త్రి బాలయ్య కొంకలి కృష్ణయ్య బాలయ్య కొంకలి వెంకటేష్ నాగరాజు కొంకలి మల్లేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ కొంకలి శివాలు తదితరులు ఉన్నారు

## ఘనంగా సాయి సాకేత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓబంలోనివల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు సాయి సాకేత్ రెడ్డి జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు కురువ సురేష్ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్నులు పంచడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదువుకొని ప్రతి ఒకరు క్రమశిక్షణ కలిగి ఉండాలని వారు ఆకాంక్షించారు ఎల్లవేళలా విద్యార్థుల కోసం పాటు పడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చదువుపై శ్రద్ధ వహించాలని వారు కోరారు మరొకసారి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ధరూరు మండల ఉపాధ్యక్షుడు పరుశ, ఉపాధ్యాయులు చిరంజీవి నాయుడు, వసీమ్, నరసింహులు, చిన్న గోవింద్, డీలర్ పరమేష్, మహేష్, రమేష్, జమ్మన్న, శంకరన్న, అంజి, విద్యార్థులు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చేయూత ఆశ్రమంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు,



**పెద్దమందడి మేజర్ న్యూస్, :** పెద్దమందడి గ్రామం %డ% మండలానికి చెందిన బొందల మహేష్ %డ% సంధ్య దంపతులకు వారి కూతురు "నెహన్సిక" రెండవ పుట్టినరోజు పురస్కరించుకొని శనివారం రోజు చిట్యాల లోని చేయూత ఆశ్రమంలోని చిన్నారులకు,వృద్ధులకు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి కావలసిన నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. తదనంతరం కేకు ను కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనాథాశ్రమం పిల్లలు వృద్ధులు చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు, మరియు వారికి ఆశీషులు అందించడం జరిగింది.

## భర్తను హతమార్చిన భార్యను రిమాండ్‌కు తరలింపు : సిఐ రాజేందర్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ పోలీస్ స్టేషన్ పరిధిలోని లంకాల గ్రామానికి చెందిన పాలెం అంజన్న అనే వ్యక్తి మృతికి కారణమైన నిందితురాలు, భార్య పాలెం రంగమ్మ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సీఐ రాజేందర్ రెడ్డి మరికల్ సర్కిల్ ఆఫీస్ లో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి నిందితురాలి వివరాలు వెల్లడించారు. కేసు వివరాలు: నర్వ మండలం లంకాల గ్రామనికి చెందిన పాలెం అంజన్న %ం/శీ% సవరన్న, వయస్సు 41 సం.లు, వృత్తి చిట్టెం నర్సిరెడ్డి డిగ్రీ కళాశాలలో అటెండర్. అనే వ్యక్తి తేది:20.03.2025 నాడు రాత్రి ఏడు గంటల తర్వాత నేరస్తురాలైన భార్య పాలెం రంగమ్మ %ష/శీ% పాలెం అంజన్న, వయస్సు 35 సం.లు మృతుడైన అంజనతో పొలం విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మృతుడైన అంజన్న పేరు మీద ఉన్న 5 ఎకరాల భూమిని తన పేరు మీద పట్టా చేయకుండా పాలివారికి చేయడంపై మరియు భూమి రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వచ్చిన డబ్బులు తనకు ఇవ్వలేదనీ కోపంతో భర్త తాగిన మైకంలో ఉన్న సమయంలో భర్త ఎదలపై కూర్చొని పొడవాటి తగ్గి తాడుతో భర్త మెడకు గట్టిగా బిగించి ఊపిరాడకుండా చేసి చంపినాదని అట్టి మృతికి కారణమైన నిందితురాలును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సిఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. నర్వ ఎస్ఐ కుర్మయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలను ఇబ్బంది పెడితే...అంబులెన్సు కన్నా వేగంగా వస్తాం..

**- పెద్దమండడిలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి**

**- మండల కేంద్రానికిబస్సు సౌకర్యం కల్పించలేని దుస్థితిలో ఆర్టీసీ అధికారులు**

**- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పేద ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేసినట్లు తమ దృష్టికి వస్తే... అంబులెన్సు కన్నా వేగంగా వస్తామని...ఎంతటి వారినైనా వదిలిపెట్టకుండా...ఎంత వరకు వెళ్ళడానికైనా సిద్ధమని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ స్పష్టం చేశారు. రాచాల మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఆయన నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి మండల కేంద్రంలోని ప్రజల నుండి అన్యూహ స్పందన లభించింది. ముందుగా మండల కేంద్రం లోని శ్రీ రామాంజనేయ స్వామి ఆలయంలో స్థానిక ప్రజలు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మండల కేంద్రంలోని అన్ని వీధుల గుండా పర్యటిస్తూ సమస్య లను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రం లోని బస్టాండ్ వద్ద ఆయన మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యే ను అందించిన ఘనత పెద్ద మందడి మండలానికి దక్కిందన్నారు. ఇటు జిల్లా కేంద్రానికి అటు జాతీయ రహదారికి సమీపంలో మండల కేంద్రం ఉన్నప్పటికి అభివృద్ధి చెందడంలో మాత్రం వెనుకంజలో పడిపోయిందన్నారు. పేరుకే పాత మండలం అయినా గత ప్రభుత్వంలో నాయకులు కేవలం ఓట్ల కోసం వాడుకున్నారు తప్ప అభివృద్ధి చేయాలని అలోచించిన పాపాన పోలేదని, చివరికి బస్సు సౌకర్యం కూడా లేకపోవడం చూస్తుంటే అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని పెద్దమందడి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని మరియు ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించి, బస్సులను రెగ్యులరుగా నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సాగునీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు రాచాల దృష్టికి తీసుకురాగా.. రైతాంగానికి సాగునీరు అందించాలని ఎమ్మెల్యే కృతనిశ్చయంతో ఉన్నాడని, ఆ దిశగా ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తున్నారని ఆయన రైతులకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని,, బీసీ యువకుడిని పోలీసులు కొడితే ఢిల్లీ వరకు వెళ్లి పోరాటం చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం విద్య, ఉపాధి మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదింపజేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లును పార్లమెంటులో పెట్టి ఆమోదించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు జనరల్ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో వద్దకు వెళ్లి డిపో మేనేజరును కలిసి పెద్దమందడికి బస్సులు లేక ప్రయాణికులు ఎదుర్కొంటున్న అవస్థలపై మాట్లాడారు. స్పందించిన డిఎం పెద్దమందడి మండల కేంద్రానికి రేపటి నుండి బస్సు సౌకర్యం కల్పిస్తామని, అదేవిదంగా ఆర్టీసీ బస్టాండులలో సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి సాగర్, బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, నాయకులు వివి గౌడ్, గిరిజా సురేందర్, బత్తుల జితేందర్, అంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, దేవర శివ, రాఘవేందర్ గౌడ్, నాగరాజు యాదవ్,తిరుపతయ్య గౌడ్, పాండురంగ, నరసింహ, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే ఖబర్దార్ - ఏఎంసి చైర్మన్ హరలింగం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని మండల ఏఎంసి చైర్మన్ హరలింగం హెచ్చరించడం జరిగింది.శనివారం ఎమ్మెల్యే ఇంట్లో కుర్చీలు,ఫర్నిచర్ గురించి సోషల్ మీడియాలో వస్తున్నటువంటి వార్తల పైన ఆయన స్పందిస్తూ, ఎమ్మెల్యే కుటుంబం పూర్వకాలం నుంచి సంపన్న కుటుంబమని,వేల ఎకరాలు,వేల పశుసంపద,వేలవృక్ష సంపద కలిగిన సంపన్నమైన కుటుంబమని,ఈ సంపదంతా ఎమ్మెల్యే పదవి వచ్చిన తర్వాత సంపాదించింది కాదని,ఎమ్మెల్యే రాజకీయాల్లోకి వచ్చింది పేద ప్రజలకు సేవ చేయడానికని,పేద ప్రజల కష్టాన్ని తీర్చడానికి కానీ,బిఆర్ఎస్ నాయకుల మాదిరిగా భూకబ్జాలు చేసి పేద ప్రజల కడుపు కొట్టడానికి రాజకీయాల్లోకి రాలేదని,మా ఎమ్మెల్యే కుటుంబం భూమిలేని పేదలకు సొంత పొలాలు దానం చేసిన చరిత్ర ఉందని,మా ఎమ్మెల్యే జడ్చర్లలోని నల్లకుంటలో 4ఎకరాల భూమిని కబ్జా చేశారని సోషల్ మీడియా వేదికగా అసత్య ఆరోపణలు చేస్తున్నవారు,అసలు విషయం తెలుసుకోవాలి,జడ్చర్లలోని నల్లకుంటలో 4ఎకరాల భూమిని కబ్జా చేసినటువంటి బిఆర్ఎస్ నాయకుల పైన ముడాలో కంప్లైంట్ చేయించి కబ్జాదారుల చెర నుంచి విడిపించేందుకు ఎమ్మెల్యే చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు,ప్రతిపక్ష నాయకులార ఇలాంటి ఎమ్మెల్యే ఉండడం మన జడ్చర్ల నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావించాలని,గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ హయాంలో చేయనటువంటి అభివృద్ధి,ఈ15నెలల వ్యవధిలోనే అంతకంటే పది రెట్లు అభివృద్ధి చేసి చూపించిన ఘనత మా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిదని,ఇక నుండి మా ఎమ్మెల్యేపైన అనుచిత,అసత్య ఆరోపణలు చేస్తే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠం,చిర్ప సత్యనారాయణ, ఎరుకల రాము,బంక ఆంజనేయులు పాల్గొన్నారు.

## చారితాత్మకమైన నిలువు రాళ్ళను సందర్శించిన మదర్స్ ల్యాప్ హై స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ విద్యార్థులు మరియు ప్రిన్సిపల్ అబ్దుల్ ముబీన్ మరియు ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ రావు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ముడుమూరు గ్రామంలో ఉన్న చారి త్రాత్మకమైన నిలువురాళ్ళను సందర్శించారు, ఈ కార్యక్రమంలో ప్లానిటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ రావు మాట్లాడుతూ మన పూర్వీకులకు కొన్నివేల సంవత్సరాల క్రితమే విజ్ఞాన శాస్త్ర%శీ% పై అవగాహన కలిగి ఉన్నారని అందులో భాగంగానే ఇక్కడ నిలువు రాళ్ళను ప్రతిష్టించారని అన్నారు ఈ నిలువురాళ్ల ఆధారంగా కాలాన్ని, సమయాన్ని, మరియు ఋతువులను గుర్తించే వారని, అలాగే ఆకాశంలో నక్షత్రాలను పోలిన సప్తర్షి మండలాన్ని ఇక్కడి రాళ్లపై చెక్కారని తెలిపారు, త్వరలోనే ఈ నిలువు రాళ్లకు ప్రపంచ వారసత్వ గుర్తింపు దక్కుతుందని అన్నారు, పాఠశాల విద్యార్థులకు వీటిపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టేమని మాట్లాడారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ కు చేరుకొని విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కల్పించారు, సోలార్ సిస్టం (సౌర కుటుంబం), మరియు అంతరిక్ష కేంద్రం, స్పేస్ లో ఆస్ట్రోనాట్ల జీవన విధానం, ఇటీవల సునీత విలియమ్స్ చేపట్టిన అంతరిక్ష యానం గురించి మాట్లాడారు, మరియు విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్దుల్ ముబీన్ మరియు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైనా చర్య

**- ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మహారాజ్**



**చారకొండ, మేజర్న్యూస్:** మండలంలోని బోడబండతండాకు చెందిన అమరుడైన ఆర్మీ జవాన్ మహిపాలానాయక్ విగ్రహాన్ని గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం హేయమైనా చర్య అని ధర్మ సామజ్ పార్టీ మండల అధ్యక్షుడు చారకొండ చంద్రశేఖర్ మహారాజ్ అన్నారు. శనివారం ఆయన బొడబండతండాను సందర్శించి ధ్వసంసమైనా ఆర్మీ జవాన్ విగ్రహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మహనీయుల విగ్రహాలకు కనీస భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహనీయుల విగ్రహాలను ప్రతిష్టమైన భద్రతతో ఉంచాలని విగ్రహాలపై దాడులు నిర్వహించడం సరైంది కాదని అన్నారు. మహి పాల్ నాయక్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐ శంషోద్దిన్ కి వినతి పత్రం అందజేశారు. కార్య క్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మల్లేష్ మహేష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ట్యాంకును ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ప్రజల నీటి అవసరాలు తీర్చుటకై ఏర్పాటుచేసిన నీటి ట్యాంకును ధ్వంసం చేసిన సంఘటన మండల పరిధిలోని అమ్మాపూర్ లో చోటుచేసుకుంది.పోలీసుల కథనం మేరకు అమ్మాపూర్ గ్రామంలోని 4వ,వార్డు ప్రజల అవసరాల నిమిత్తం 2500లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి ట్యాంక్ ఉండేది.ఆ నీటి ట్యాంకును అదే గ్రామానికి చెందిన గంట రమేష్ అనే వ్యక్తి ఈనెల 21వ,తేదీన ధ్వంసం చేసినట్లు,ట్యాంక్ విలువ దాదాపు రూ.45వేలు ఉంటుందని,గ్రామపంచాయతీ కార్యదర్శి తాజోద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## ప్రశాంతంగా సాగుతున్న పది పరీక్షలు

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో శనివారం పదవ తరగతి పరీక్షలు రెండవ రోజు ప్రశాంతంగా కొనసాగాయి. 1581 మంది విద్యార్థులకు గాను 1576 మంది హాజరయ్యారని 5 ఐదు మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు ఎంఇఓ శంకర్ నాయక్ తెలిపారు. 8 సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ వెల్లడించారు, పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని ఎంఈఓ శంకర్ నాయక్ పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం చేసిన వారిపై కేసు నమోదు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డిపై కొందరు వ్యక్తులు శనివారం అసత్య ప్రచారం చేస్తూ వాట్సాప్ గ్రూప్ లలో పోస్టు పెడుతూ ఎమ్మెల్యే పేరు,ప్రతిష్టలను దిగజార్చాలని, చూస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని,ఎస్ఐ విక్రమ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్,నాయకులు కొల్లి నరసింహులు,ఎరుకలి రాము,ముంత నరసింహులు, మచ్చేందర్ ,వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## బండ్ల సాయి సాకేత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సుదర్శన్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** స్థానిక గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు యువ కెరటం బండ్ల సాయి సాకేత్ రెడ్డి జన్మదిన సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ధరూర్ మండల మాజీ వైసీపీ సుదర్శన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేవు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్




**మక్తల్ మేజర్‌న్యూస్** తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాలలో అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ధర్నాలు ఆందోళనలు నిర్వహిస్తున్నది. అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్, సిపిఎం మండల నాయకులు ఎల్లప్పను అక్రమంగా శనివారం మండల పరిధిలోని దాసర్ దొడ్డి గ్రామంలో ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేయడం. నిరంకుశ పాలనకు నిదర్శనమని వారు విమర్శించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించకుండా కార్మిక నేతలను అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు.సిఐటియు సిపిఎం నేతలను పోలీసులు వచ్చి హౌస్ అరెస్ట్ చేయడం హేమమైన చర్య అని విమర్శించారు.అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని.కార్మిక నేతలను అరెస్టు పైన ప్రభుత్వం దృష్టిపెట్టడం కంటే కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించాలని గోవింద్ రాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్వి నాయకుల ముందస్తు అరెస్టు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులను విద్యకు, విద్యాభివృద్ధికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ నేడు బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా శనివారం కల్వకుర్తి బిఆర్ఎస్వి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పైన విద్యార్థుల భవిష్యత్తు పైన ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులను విద్యకు కేటాయించాలని గణేష్ డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న మన ఊరు, మనబడి బిల్లులను విడుదల చేయాలన్నారు, యూనివర్సిటీల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించి, మారుతున్న ఆధునిక సమాజానికి అనుకూలంగా కొత్త కోర్సులని యూనివర్సిటీలలో ప్రవేశపెట్టాలన్నారు, అరెస్టు అయిన వారిలో యూత్ వింగ్ కల్వకుర్తి అధ్యక్షుడు వట్టేపు కిషోర్ ,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బిఆర్ఎస్వీ విద్యార్థి నాయకుడు నాగరాజు తదితరులు ఉన్నారు.

**చారకొండ మేజర్ న్యూస్** బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్యాదవ్



పిలుపు మెరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న చారకొండ బీఆర్ఎస్ నాయకులను శనివారం ఎస్ఐ శంషోద్దీన్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్లు శ్రీశైలంగౌడ్, తిరుమల్ రావు లు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్టేషన్ కి తరలించారు. ఈసందర్భంగా రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు గజే యాదయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నియంత పోకడలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జరుగుతున్న అన్యాయాల గురించి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందని అరెస్టులతో ఉద్యమాన్ని ఎవరు ఆపలేరని ఆయన అన్నారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ మండల యూత్ ప్రసిడెంట్ చింతపల్లి చండీశ్వర్ గౌడ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుండె యాదగిరిగౌడ్, మాజీ సర్పంచ్ సవారి జంగయ్యగౌడ్, నాయకులు చింతపల్లి రమేష్ గౌడ్, మారుపాకుల మహేష్ గౌడ్, కేశమోని మధుగౌడ్, ఆరేళ్ల సత్యంగౌడ్, కందికంటి శివగౌడ్, అర్జునయ్యగౌడ్, జెల్ల కృష్ణగౌడ్, ప్రశాంత్, చింతపల్లి మధుగౌడ్ ఉన్నారు.

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్వి రాష్ట్ర కమిటీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో నవాబుపేట్ మండల బీఆర్ఎస్వి నాయకులు అసెంబ్లీ ముట్టడికి వెళుతున్నారన్న సమాచారం మేరకు మండల కేంద్రంలోని పోలీస్ సిబ్బంది వారిని శనివారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.వారిని సొంత పూచీకత్తుపై విడిచిపెట్టారు.అరెస్ట్ అయిన నాయకులు ఫైజుల్లా,మహేష్ ఇర్షాన్ తదితరులు ఉన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వంగూరు మేజర్ న్యూస్.** మండల లోని ఉల్లంపల్లి గ్రామానికి చెందిన బుడ్డ బక్కయ్య(60) శుక్రవారం మృతి చెందాడు. గత రెండు వారాల క్రిందట ఆటో టీవీఎస్ ను ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయం కావడంతో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. శనివారం విషయం తెలుసుకున్న గ్రామ యువకులు కలిసి 28 వేలు, డీలర్ గోపాలు 10వేలు, బిజెపి యువ నాయకులు 5 వేల చొప్పున మొత్తం 43 వేల రూపాయలను మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ తిరుపతి రమేష్ వెంకటస్వామి మల్లేష్ సైదులు నిరంజన్ అంజయ్య డ్రైవర్ల యూనియన్ తదితరులు ఉన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ ,గేమింగ్‌కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు - జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్

గద్వాల మేజర్ న్యూస్: యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ హెచ్చరించారు. ఈఅక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైనచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్ , ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై ఎస్.ఎం. నవీద్

**కృష్ణ మేజర్‌న్యూస్:** ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం నుంచి ప్రారంభం కావడంతో చాలామంది యువత ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడటం జరుగుతుందని ఆలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎస్సై ఎస్.ఎం. నవీద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నవీద్ హెచ్చరించారు

## క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు : మక్తల్ యస్.ఐ, వై.భాగ్యలక్ష్మి రెడ్డి

**మక్తల్ మేజర్ న్యూస్** ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నడుస్తున్నందున చాలామంది యువత ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడటం జరుగుతుంది అని ఆలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని యస్.ఐ, వై.భాగ్యలక్ష్మీ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని యువత ఆలాంటి వాటికి దూరంగా ఉండాలని యస్.ఐ కోరారు.

## సైబర్ వారియర్స్ - సైబర్ బాధితులకు అండగా ఉండాలి -సైబర్ క్రైమ్ ఇంచార్జ్ సిఐ గోపాల్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సైబర్ క్రైమ్ బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్స్ కి ఈరోజు ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సైబర్ క్రైమ్ ఇన్చార్జ్ సిఐ గోపాల్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్సై శ్రావణ్ కుమార్, ఐటీ కోర్ రమేష్, పోలీస్స్టేషన్లోని సైబర్ వారియర్స్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొనడం జరిగింది.

## ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** యువతను బెట్టింగ్ కి ఆకర్షితులను చేస్తూ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ మరియు టీజీవీపీ విద్యార్థి నాయకులు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి వినతి పత్రం ఇచ్చారు ఈ అంశంపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు దివాకర్ యాదవ్ మహేష్, అశోక్, చింటూ ఎన్ ఎస్ యుఐ నాయకులు జిల్లా అధ్యక్షుడు రోహిత్ తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ)జిల్లా అధ్యక్షుడు వంశీ యాదవ్ నగర అధ్యక్షుడు శివ తదితరులు పాల్గొన్నారు

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** పదో తరగతి పరీక్షల లో భాగంగా శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని మోడ్రన్ హై స్కూల్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల, షాసాబ్ గుట్ట,మెట్టు గడ్డలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, శనివారం పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు అన్నింటిని చీఫ్ సూపరింటిండెంట్‌ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద భద్రతను పకడ్బందీగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితులలో ఇతరులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించవద్దని, పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతి లేదని చెప్పారు.పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని,పోలీస్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పరీక్షలు సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## గజ ఫుడ్ కోర్టు తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారి



**జడ్చర్ల ,మేజర్ న్యూస్:** జడ్చర్ల పట్టణం లోని గజ ఫుడ్ కోర్టు ను ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్ శనివారం తనిఖీ చేశారు నిన్న శుక్రవారం బిర్యాని లో బొద్దింక పడింది అనే కంప్లయింట్ మీద విచారణ చేశారు...ఈ తనిఖీ లలో హోటల్ యొక్క శుభ్రత ప్రమాణములు %టంయిఖఅ% చట్ట పరంగా,ఉన్నదా అని తనిఖి చేయడం జరిగింది.అలాగే హోటల్ లోని మటన్ బిర్యాని , కొన్ని ముడి పదార్థాలను నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నదా నిర్ధారణకు స్టేట్ ఫుడ్ లేబరేటరి కి పంపించడం జరిగింది..ఇందులో కల్తీ నిర్ధారణ అయితే కేసు రిజిస్టర్ చేయబడుతుందని ఆయన తెలిపారు.

## 26న అడ్డాకుల తైబజార్ వేలం

**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల గ్రామపంచాయతీ 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఈనెల 26న అడ్డాకుల గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 10 గంటలకు సంత తైబజార్ బహిరంగ వేలం నిర్వహించబడునని అడ్డాకుల గ్రామ పంచాయతీ కార్యదర్శి సరస్వతీ ప్రకటనలో తెలిపారు. వేలం లో పాల్గొను వారు వివరాలకు గ్రామపంచాయతీని సంప్రదించాలని కోరారు

## పరీక్ష సెంటర్లను తనిఖీ చేసిన డీఈఓ

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను శనివారం నారాయణ పేట జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు తనిఖీ చేశారు. అనంతరం ఆయన అన్ని రూములలో విద్యార్థులు రాస్తున్న తీరును పరిశీలిస్తూ,ఇన్విజిలెటర్ తో అడిగి తెలుసుకున్నారు.పరీక్ష సమయంలో దగ్గరలో ఉన్న అన్ని మీసేవ,ఇంటర్నెట్ సెంటర్ లను మూసివేయాలని ఆదేశించారు. అలాగే పోలీస్ వారు కూడా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వారాంతపు సంతలకు వేలం



**గుండుమల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో 2025-2026 సంవత్సరానికి గాను ప్రతీ శుక్రవారం నిర్వహించే తైబజారు మరియు పశువుల సంతలకు 22వ తేది శుక్రవారం గుండుమల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో యం పి డి ఓ వేణు గోపాల్ రెడ్డి మరియు పంచాయితీ కార్యదర్శి సాయి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించగా పశువుల సంతకు నలుగురు , తైబజారుకు 10 మంది వేలంలో పాల్గొనగా తైబజారును 200466/- రు లకు కోటికి వెంకట్ రాములు దక్కించుకోగా పశువుల సంతను 694370/- రు లకు రవీందర్ రెడ్డి దక్కించుకున్నారు. ఇట్టి వేలంలో గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గోన్నారు

# మహేష్ మృతికి కారకులైన బాధ్యులపై చర్య తీసుకోవాలి

### - విద్యుత్ సబ్ స్టేషన్‌లను మద్యం దుకాణాలుగా మార్చారు - బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి





**మక్తల్ మేజర్ న్యూస్** శుక్రవారం అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ ఘాతానికి మృతి చెందిన సిరిపే మహేష్ కుటుంబానికి ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్తు ఘాతానికి మృతి చెందిన సిరిపే మహేష్ మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న సిరిపే మహేష్ అనే యువకుడు మృతి చెందడం వలన ఆ కుటుంబం రోడ్డు పైన పడింది అని ఆ కుటుంబం సిరిపే మహేష్ పైననే ఆధారపడిందని అందుకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.సిరిపే మహేష్ మృతికి ప్రధాన బాధ్యులైన వారిపై శాఖ పరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిబ్బంది నిర్లక్ష్యం వలన మహేష్ మృతి చెంది 24 గంటలు గడిచిన పై అధికారులు ఇప్పటివరకు బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన అనుమానాలను వ్యక్తం చేశారు. విద్యుత్ సబ్ స్టేషన్లు మద్యం షాపులుగా మారి కిందిస్థాయి సిబ్బంది ఎప్పుడు చూసినా మద్యం మత్తులో ఉండడం వల్లనే ఈ సంఘటన జరిగిందని దీనికి శాఖ పరమైన చర్యలు తీసుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ పరంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాను వెంబడే ఉంటానని వారి తల్లిదండ్రులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వెంబడి బిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు, ప్రధాన కార్యదర్శి చందాపురం అశోక్ కుమార్ గౌడ్, చందాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రైతులు వ్యవసాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### - డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి ఉత్తరయ్య..



**పెద్దమందడి మేజర్ న్యూస్:** ప్రతి రైతుకు వ్యవసాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పెద్దమందడి మండల కేంద్రంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య రైతులకు సూచించారు . శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార సమస్త కార్యదర్శి వి. రజని సూచనల మేరకు రైతులకు రైతు చట్టాలు రైతు సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఉత్తరయ్య ముఖ్యతిథి హాజరై వ్యవసాయ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించడమే లక్ష్యంగా విత్తన చట్టం 1966 రూపొందించబడిందని తెలియజేశారు అదేవిధంగా వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు ఎం ఆర్ పీ ధర కంటే ఎక్కువ అమ్మిన నకిలీ ఉత్పత్తులను అందించిన వినియోగదారుల కోర్టులో ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేమాదిరిగ పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలని లేనిపక్షంలో చెడు వ్యసనాలకు అలవాటుపడటమే కాకుండ వారి బంగారు భవిష్యత్తును బుగ్గి పాలు చేసుకునే ప్రమాదం ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న శ్రీదేవి మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవల కొరకు జిల్లా కోర్టు పరిది లో ఉన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించాలని తెలియజేశారు. మరియు ఎం రఘు మాట్లాడుతూ ఉచిత న్యాయ సలహాలు పొందడం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ భీమయ్య రైతులు పనికి ఆహార పథకం కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి : సీఐటీయూ



**పాలమూరు మేజర్ న్యూస్ :** కార్మిక సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న కార్మిక వర్గ అక్రమ అరెస్టులను ఖండించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని మల్లికార్జున చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన, హమాలి, ట్రాన్స్పోర్ట్, బీడీ రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ సీఐటీయూ పిలుపు మేరకు చలో హైదరాబాదు కార్యక్రమానికి వెళ్లనీయకుండా కార్మిక వర్గాన్ని ఎక్కడికక్కడ అరెస్టు చేసిందన్నారు. చివరికి సీఐటీయూ రాష్ట్ర నాయకత్వాన్ని ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు అనుమతించ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల నిధులు వారికే ఖర్చు చేస్తామని,హమాలీ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని ఉచిత బస్సు ద్వారా నష్టపోయిన ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయలు ఇస్తామని, బీడీ కార్మికులకు 4000 భృతి చెల్లిస్తామన్న హామీలను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వారికి ఇచ్చిన హామీల అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు కార్మికులతో సిద్ధమవుతారని హెచ్చరించారు. సిఐటియు టౌన్ కన్వీనర్ జి రాజ్ కుమార్,మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్ర నర్సింలు, భూదేవి, లక్ష్మమ్మ ,జ్యోతి ,వెంకటమ్మ, భీమమ్మ ,శాంతమ్మ, యాదమ్మ ,నరేష్ ,సురేష్, హనుమంతు ,యాదయ్య, శంకర్ ,నర్సింలు పాల్గొన్నారు

## చెరువు కట్టను పరిశీలించిన ఆర్డీఓ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం పెద్ద చెరువును వనపర్తి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం శనివారం పరిశీలించారు రిజర్వాయర్ గామార్చడానికి గతంలోని జీవో రావడంతో చెరువు పనులు ప్రారంభించేందుకు కట్టను పరిశీలించారు ఎఫ్ టి ఎల్ పరిధి 110 ఎకరాలు మురికి ఉందని బఫర్ జోన్ ఇంకా నూరు ఎకరాలు అవసరం ఉందని పూర్తిస్థాయి సర్వే అయిపోయినట్లు వివరించారు రైతులతో త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేనునట్లు తెలిపారు ఆర్డిఓ సుబ్రహ్మణ్యం వెంట తాసిల్దార్ తిలక్ రెడ్డి ఆర్ ఐ యాదయ్య ఎస్ డి సి ఎఫ్ డిపార్ట్మెంట్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఉన్నారు అనంతరం బుద్ధారం గండి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా దేవదాయ శాఖ వారు శాలువా కప్పి సన్మానించారు

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కొకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757